ఉద్యమనేత, అభివృద్ధి ప్రదాత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే అంబరాన్నంటింది. సామాజిక సేవ వెల్లువెత్తింది. మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు వృక్షార్చన విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరూరా విరివిగా మొక్కలు నాటారు. కేకులు కోసి స్వీట్లు పంపిణీ చేసి, 'హ్యాప్పీ బర్త్‌డే కేసీఆర్ సర్'.. అంటూ నినదించారు. జననేత నూరేళ్లు వర్ధిల్లాలంటూ ఆకాంక్షించారు. ఇదే సమయంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేశారు.

వేములవాడ: కేసీఆర్ జన్మదినం సందర్భంగా రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

వీర్నపల్లి: కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పండుగలా పుట్టిన రోజు

- ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే
- కేకులు కోసి స్వీట్లు పంచిన నాయకులు, ప్రజలు
- ఊరూరా వృక్షార్చన, విస్తృతంగా సేవా కార్యక్రమాలు

రుద్రంగిలో..

వేములవాడ, ఫిబ్రవరి 17 (బోయినపల్లి): బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండ ఆధ్వర్యంలో బోయినపల్లిలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సింగిల్ విండో చైర్మన్ అధ్యక్షుడు తీపి రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగరాజు, నాయకులు గుంటి శంకర్, కొంకటి శేఖర్, మాజీ కో ఆప్షన్ అజ్జు, నల్లగొండ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

వేములవాడ, ఫిబ్రవరి 17 : పట్టణంలోని సాయి రక్ష జంక్షన్ వద్ద మొక్కలు నాటి, వేములవాడ రాజన్న క్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. చల్మెడ నివాసంలో 15 మంది బీఆర్ఎస్ నాయకులు రక్తదానం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ రథసారథి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నాయకులు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, జో గం శంకర్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, కొం డా కనకయ్య, గుడిసె సదానందం, ముద్ర కోల వెంకటేశం, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, మల్లేశం, దేవరాజు, పోతు అనిల్, మాకల శ్రీనివాస్, రాజు, భాస్కర్, హరీశ్ తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, ఫిబ్రవరి 17 : మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఆనంతరం బీఆర్ఎస్‌కు చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, డైరీలను అందజేశారు. మాజీ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, మాజీ జడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కల, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, నేతలు శ్రీరాంనాయక్, రవి, సంతోష్, దేవరాజు, నగేశ్, రఫీ, ఆనందం, రవి, రాములు, భగవంతం, తిరుపతి, రాజు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 17: జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో అగ్రహారంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో మొక్కలు నాటి కేక్‌కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జిం దం కళ, మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, నాయకులు బొల్లి రామ్మోహన్, న్యాలకొండ రాఘవరెడ్డి, దిడ్డి శ్రీనివాస్,

చందుర్తిలో..

కుంబాల మల్లారెడ్డి, ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, రామ్మోహన్‌రావు, దార్ల సందీప్, దిడ్డి రాజు, సత్తార్, అడ్డగట్ల మురళి, పోచవేని ఎల్లయ్య, రాజిరెడ్డి, లింగంపల్లి సత్యనారాయణ, గెంట్యాల శ్రీనివాస్, గడ్డం లత, దిడ్డి మాధవి, బత్తుల వనజ, సుంకపాక మనోజ్‌కుమార్, వీ శ్రీనివాస్‌గౌడ్, గుగ్గిళ్ల అజయ్, గుడ్ల బాలకిషన్, సుంకపాక మనోజ్‌కుమార్, కంచర్ల రవిగౌడ్, మామిడాల రమణ పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 17 : తంగళ్లపల్లి మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు.తాడూరు రస్తాలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఏస్ మండలాధ్యక్షుడు గజాభింకార్ రాజన్న, మాజీ ఎంపీపీ పడిగేల మానస, మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ పూస పల్లి సరస్వతి, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్, కోడూరి భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ వెంకట రమణ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, పడిగెల రాజు, మాజీ జడ్పీటీసీ కోడి ఆంతయ్య, మాట్ల మధు, వల కొండ వేణుగోపాలరావు, ఉమ్మా రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బండి జగన్, కోడం సంధ్యరాణి, రాంరెడ్డి, మదన్, శివాజ్యోతి, నవీన్ రావు, రమేశ్, అనిల్, మల్లారపు నరేశ్, తాండ్ర రవీందర్ రావు, సీనియర్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

గంభీరావుపేట: మొక్క నాటుతున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు


ఎల్లారెడ్డిపేట : అల్మాస్‌పూర్‌లో ..

గంభీరావుపేట, ఫిబ్రవరి 17 : తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీంద్రరావు అన్నారు. మండలంలోని గోరింటాల సాయిబాబా ఆలయంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణ రావు, నేతలు లక్ష్మణ్, గండ్యదపు రాజు, కమలకర్ రెడ్డి, బాల్ రెడ్డి, వేంకటి యాదవ్, వెంకట స్వామి గౌడ్, హరీశ్, ఎగదండి స్వామి ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17: అల్మాస్‌పూర్‌లోని మల్లికార్జున స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు, కేక్ కట్ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహారెడ్డి, కొండా రమేశ్‌గౌడ్, నాయకులు బడే రమేశ్, ములిగె ప్రమోద్, అజ్మీరా తిరపతినాయక్, రాజూనాయక్, పూణ్యానాయక్, జబ్బార్, నమిలికొండ శ్రీనివాస్, తోకల శివారెడ్డి, ప్రభునాయక్, పెంటయ్య, అప్సరున్నీసా, మందాటి రాము, కొర్రి అనిల్ ఉన్నారు.

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, ఉమ్మడి జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు సర్వర్‌పాషా, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు సంతోష్ , శీలం స్వామి, గూగూర్ భరత్, ఎండీ నవాజ్, మల్లేశ్ యాదవ్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, కొమ్మెట రాయమల్లు ఎల్లం, సంతోష్‌గౌడ్, చాడ శ్రీనివాస్, మహిళా నాయకరాళ్లు కుర్ర సావిత్రి, శీలం జనాబాయి, భాగ్యలక్ష్మి, దబ్బెడ రేణుక తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్లు దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు సంటి బాబురావు, భైరగోని రమేశ్, దుమ్ము అంజయ్య, లింగంపల్లి కరుణాకర్, లకావత్ శత్రులాల్, అంబీరి నరేశ్, పెగ్గర్ల రమేశ్ రావు, కొమ్ము రమేశ్, బత్తుల కమలాకర్, మాదాస్ ప్రసాద్, ఎండీ ఇస్మాయిల్, అట్టేపల్లి భూమయ్య, రాపెల్లి గంగాధర్, సింగ్ ఆకుల ఎల్లయ్య, భూతల రాకేశ్ అమరబండ జలెందర్ పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 17 : మండలంలోని అగ్రహారం హనుమాన్ ఆలయంలో జిల్లా అధ్యక్షుడు తొట ఆగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు గొస్కుల రవి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిందం కళ, చక్రపాణి, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మ. బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు గొస్కుల రవి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజు, మాజీ ప్రజాప్రతినిధులు గడ్డం హన్మాండ్లు, వేల్మ బాల్‌రెడ్డి, ఏశ తిరుపతి, కట్కం మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, మల్లేశం, సుమన్, తిరుపతి, లచ్చయ్య, శ్రీనివాస్, పర్శరాం, పెండ్యాల శంకర్, గుండెకార్ల నరేశ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సందీప్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ : అగ్రహారం హనుమాన్ ఆలయం ఎదుట నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

వేములవాడ : మొక్క నాటుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోనరావుపేట, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాల్యాల దేవయ్య ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. సెస్ వైస్ చెర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్‌విండో చెర్మన్ దేవయ్య, నాయకులు గోపు పరశురాములు, సంతోష్, కాకరకాయల మంజుల, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులు లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో కేక్‌కట్ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ జమిలా బేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, నాయిని రాజేశం, చెప్యాల గణేశ్, మేకల రాజేందర్, కాదాసు లక్ష్మణ్, తలారి నర్సయ్య, ఉప్పులూటి గణేశ్, కొడగంటి శ్యామ్, చంద్రయ్య, దయ్యాల నారాయణ, పూదరి శ్రీనివాస్, నరేశ్, గంగాధర్, మల్లేశం పాల్గొన్నారు.

వేములవాడ, ఫిబ్రవరి 17: బోయినపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అనుముల భాస్కర్, బోయినపల్లి మాజీ వైస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, పెంతల బాల్‌రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, గూడ బాలకిషన్, చెంచు సంపత్, ఉమారెడ్డి, అనిల్‌రెడ్డి, కొనకటి కమలాకర్, ఆవుల మల్లయ్య, అనుముల రాజు, కొనుకటి మల్లికార్జున్, కొనకటి అంజన్ కుమార్, అనుముల రామురెడ్డి, ఎర్ర నాగరాజు, పెద్దల రమేశ్, ఎర్ర మల్లయ్య, గోనే సంపత్ బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


కోనరావుపేట: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్: కేక్ కట్ చేసి స్వీట్లు తినిపిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఇల్లంతకుంట : కేక్ కట్ చేస్తున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పోలీసు అధికారులను ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. గంజాయి కేసులో ఉన్న నిందితులపై నిఘా తీవ్ర తరం చేయాలని సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో వేములవాడ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ దిశానిర్దేశ్యం చేశారు. కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నేరం జరిగిన ఘటనా స్థలాల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు లాంటి వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గదర్శనం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారియొక్క వివరాలు సేకరించి, కదలికలు గమనిస్తూ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. తరచూ జంతువుల వేటకు పాల్పడే వారిపై పీడీ యాక్టు అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు మారుతి, ప్రశాంత్ రెడ్డి, అశోక్, ప్రథ్వీందర్‌గౌడ్, కిరణ్, జ్యోతి పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయడానికే 'గ్రీవెన్స్ డే'

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గుండు@లింగంపల్లి జలజ ,W/o. జీవన్, R/o. శాత్రాజ్‌పల్లి గ్రామము, వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన కాలిన ఇల్లు ఇ.నెం. 3-70 లోని కొంత భాగం మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 267 చ.గజాలు దీని యొక్క సర్వేనెంబరు 402/ఈ/3, శాత్రాజ్‌పల్లి రెవెన్యూ గ్రామం వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-02-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి17: ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై బాధితులకు సత్వర న్యాయం అందించేలా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రతి సోమవారం బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారులకు దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

కందుల కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

- మద్దతు ధర సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : కందుల కొనుగోళ్లు ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ. 7550 సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అధికారులతో కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ నెల 22న కేంద్రాలను ప్రారంభించి, రైతుల నుంచి కందులు కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా మొత్తం 1129 ఎకరాల్లో కందులు సాగు చేసినట్లు తెలిపారు. 6,211మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందన్నారు. ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేయాలో నిర్ణయించి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి హాబీబ్, ప్రకాశ్, వ్యవసాయ అధికారి అజ్జలీబేగం, శేషాద్రి, రామకృష్ణ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంబీప్‌కుమార్ ఝా

ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి: కలెక్టర్

ప్రజా సమస్యలకు త్వరగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తం దరఖాస్తులు 116వచ్చినట్లు తెలిపారు.

యూరియా ఇవ్వడం లేదని నిరసన

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 17: కోరుట్ల బస్టాండ్ సమీపంలోని గ్రోమోర్ సెంటర్ యూరియా ఇవ్వడం లేదని ఓ రైతు నిరసన వ్యక్తం చేయగా, ఏవో సాయికృష్ణ జోక్యంతో సమస్య సద్దు మణిగింది. ఏవో తెలిపిన వివరాల ప్రకారం.. చందుర్తి మండలం సనుగులకు చెందిన ఓ రైతు తనకు యూరియా బస్తాలు కావాలని వేములవాడ గ్రోమోర్ సెంటర్‌లో అడుగగా యూరియా కొరత ఉందని నాలుగు బస్తాలు మాత్రమే ఇస్తామని చెప్పగా, తనకు 14 బస్తాలు కావాలని కోరాడు. దీంతో గ్రోమోర్ సెంటర్‌లో పనిచేసే సిబ్బందికి, రైతు మధ్య వాగ్వాదం నెలకోనగా, విషయాన్ని ఏవో సాయికృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అక్కడికి చేరుకొని యూరియా బస్తాలు రైతులకు ఇవ్వాలని, రైతు ఎక్కువ బస్తాలు అడిగితే సమాధానం చెప్పాలే కాని, వాగ్వాదం చేసుకోవడం సరైన పద్ధతి కాదని సిబ్బంది సూచించడంతో పాటు రైతుతో మాట్లాడి మరోసారి ఇలా జరగకుండా చూస్తామని చెప్పాడు. కాగా, ఒకేసారి రైతు 14 బస్తాలు ఇవ్వటం వల్ల ఆన్‌లైన్ సమస్య తలెత్తుందని రైతుకు పాస్‌బుల్ ఆధారంగా యూరియాను అందజేస్తామన్నారు.

రైతులతో మాట్లాడుతూన్న ఏవో సాయికృష్ణ

మెరుగైన వైద్య సేవలందించాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17 : సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా దవాఖాన సమన్వయాధికారి పెంచలయ్య సూచించారు. సోమవారం సీహెచ్‌సీని సందర్శించిన ఆయన కలెక్టర్ నిధుల నుంచి మంజూరైన డబ్బులతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. దవాఖానలో సాధరణ కాన్పులయ్యేలా చూడాలని తెలిపారు. వైద్యాధికారి బాబు, ప్రదీప్, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న డీసీఎచ్‌వో పెంచలయ్య

మల్కపేట కెనాల్ కేసీఆర్ పుణ్యమే ..

మల్కపేట కెనాల్‌లో కేసీఆర్, కేటీఆర్ చిత్ర పటాలపై పూలు, నీళ్లతో అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17 : మల్కపేట రిజర్వాయర్, టన్నెల్స్, కాల్వలు, పైప్‌లైన్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు, తట్టెడు మట్టి తీయలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ విమర్శించారు. సిరిసిల్ల మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు రూ.5 వందల కోట్ల పెట్టుబడి, 22 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 12 కిలోమీటర్ల సొరంగా మార్గం, 6 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణానికి పూనుకుని పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంగా నిర్మించిందే మల్కపేట అనే విశయం కూడా తెలియకుండా ఉన్న నీటిని విడుదల చేసేందుకు కాంగ్రెస్ నాయకులు అపసోపాలు పడుతూ నీళ్లపై పూలు వేసి తామే ఏదో చేస్తున్నట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని దుయ్యబట్టారు. రైతులు మెచ్చేలా ఒక్క కార్యక్రమం కూడా చేయని నాయకులు మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలకే పరిమితమయ్యారని విమర్శించారు. పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహారెడ్డి, కొండా రమేశ్‌గౌడ్, నాయకులు బడే రమేశ్, ములిగి ప్రమోద్, అజ్మీరా తిరపతినాయక్, రాజూనాయక్, పూణ్యానాయక్, జబ్బార్, నమిలికొండ శ్రీనివాస్, శివారెడ్డి, ప్రభునాయక్, పెంటయ్య ఉన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 17: విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్పార్క్ కుంగ్‌పు అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ఎం రాజేశం అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి స్పార్క్ కుంగ్‌పూ కరాటే పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. స్పార్క్ కుంగ్‌పు అకాడమీ మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడంపై ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లా నుంచి సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొనట్లు పేర్కొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ చూపిన బ్లాక్, బ్రౌన్ బెల్ట్‌లు అందజేసినట్లు తెలియజేశారు. సీనియర్ మాస్టర్లు లింగమూర్తి, రాజమల్లు, శ్రీధర్, సదానందం, వినోద్ విక్రమ్, అన్నపూర్